జాతీయ వార్త ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..


జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963061761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శనివారం | 04-07-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 718 పేజీలు: 4 వెల : రూ.7

# ఎస్ఐలకు బదిలీ




* వీఆర్‌లో ఉన్న ఐదుగురు, అటాచ్‌మెంట్‌లో ఉన్న ఏడుగురికి పోస్టింగ్‌లు
* ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

శ్రీకాకుళం, జులై 3 (వార్త): శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో పలువురు ఎస్ఐలకు బదిలీ చేస్తూ ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వారి స్థానంలో 12 మందిని నియమించారు. విశాఖపట్నం రేంజ్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేస్తున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీఆర్‌లో ఉన్న ఐదుగురికి, అటాచ్‌మెంట్‌లో ఉన్న వారికి ఆయా పోలీస్‌స్టేషన్లకు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న కె.లక్ష్మీకి శ్రీకాకుళం డీఎస్‌బీకి, సీహెచ్ దుర్గాప్రసాద్‌కు కాశీబుగ్గ, ఇ.శ్రీనివాస్‌కు శ్రీకాకుళం ట్రాఫిక్ పీఎస్‌కు, జి.రాజేష్‌కు సీసీఎస్‌కు, ఎం.భరత్ కుమార్ రాజుకు సీసీఎస్‌కు పోస్టింగ్ ఇచ్చారు. అలాగే అటాచ్‌మెంట్‌లో ఉన్న వై.మధుసూదనరావుకు హిరమండలం పీఎస్‌కు, అమీర్ అలీ మహమ్మద్‌కు మెళియాపుట్టి, నిమ్మకాయల సునీల్‌కు కాశీబుగ్గ, వి.హేమంత్ కళ్యాణ్‌కు శ్రీకాకుళం టు టౌన్, చంద్రకళకు శ్రీకాకుళం ట్రాఫిక్ పీఎస్, కె.గోవిందరావుకు డీసీఆర్‌బీ, కె.వి.సురేష్‌కు శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. తక్షణం వీరంతా ఆయా పోలీస్‌స్టేషన్లలో బాధ్యతలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## నగరపాలక సంస్థ కమిషనర్ కూర్మారావు బదిలీ

శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హనుమంతు కూర్మారావును బదిలీ చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులు బదిలీ చేశారు. ఆయనకు మాతృశాఖలో రిపోర్టింగ్ చేయాలని జీవోలో పేర్కొన్నారు. అలాగే కావలి మున్సిపాలిటీ కమిషనర్‌గా ఉన్న జి.శ్రావణ్ కుమార్‌ను శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ నియమించింది. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌కు వస్తున్నందున ఆయనను ఓన్ పే కేటగిరీలో ఇక్కడ నియమించింది. వ్యవసాయ శాఖలో డీఈగా పని చేస్తూ శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌గా వచ్చిన కూర్మారావుకు ఆయన మాతృశాఖలో రిపోర్టింగ్ చేయాలని ఆ జీవోలో పేర్కొన్నారు. కమిషనర్ కూర్మారావు శ్రీకాకుళం వచ్చిన కొద్ది రోజులకే సస్పెండ్ కావడం, ఆ తర్వాత మళ్లీ శ్రీకాకుళానికే కమిషనర్‌గా రీపోస్టింగ్ తెచ్చుకోవడం, ఆ తర్వాత కొద్ది రోజులకు అలిగి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోవడం తెలిసిందే.

## డీఎంహెచ్‌వో అనితకు బదిలీ?

శ్రీకాకుళం వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణిగా పని చేస్తున్న డాక్టర్ అనితకు కాకినాడ బదిలీ అయినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆమె కూడా కాకినాడ లేకుంటే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదిలీపై వెళ్లేందుకు యత్నిస్తున్నారు. శ్రీకాకుళం డీఎంహెచ్‌వోగా డాక్టర్ ప్రభావతిని నియమించినట్టు భోగట్టా.

# గల్ఫ్‌లో ఉద్యోగాల పేరుతో.. టోకరా!

* బాధితుల నుంచి రూ.9.60 లక్షలు వసూలు
* 8 మంది నుంచి ఒక్కొక్కరికి రూ.1.20 లక్షల చొప్పున దండుకున్న వైనం
* నకిలీ వీసాలు, టికెట్లు ఇచ్చి మోసం
* పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు
* నిందితుడిని అదుపులోకి తీసుకున్న కాశీబుగ్గ పోలీసులు



పలాస, జూలై 3 (వార్త): గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తానని నమ్మించి ఎనిమిది మంది నుంచి మొత్తం రూ.9.60 లక్షలు వసూళ్లు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిని కాశీబుగ్గ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. పలాస మున్సిపాలిటీ పరిధిలోని జయరాంచంద్రపురం గ్రామానికి చెందిన బద్రి వెంకట్, మార్పు వెంకటరమణ, మార్పు జగన్నాయక్, మార్పు రాజేష్, మార్పు వాసు, రామకృష్ణతో పాటు మెళియాపుట్టి మండలానికి చెందిన ఎం.యువరాజ్‌ను గల్ఫ్ దేశంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పిన మక్కా సురేష్ నమ్మబలికాడు. వీసా, విమాన టికెట్, ఉద్యోగ ఒప్పంద పత్రాలు ఏర్పాటు చేస్తానని, చెప్పి ఒక్కొక్కరి నుంచి రూ.1.20 లక్షల చొప్పున నగదు, ఫోన్‌పే ద్వారా రూ.9.60 లక్షలు వసూలు చేశాడు. మే 26న హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రావాలని సురేష్ సూచించడంతో బాధితులు అక్కడికి వెళ్లారు. బాధితులకు అందజేసిన వీసాలు, విమాన టికెట్లు, ఉద్యోగ ఒప్పంద పత్రాలను వారికి అందజేసి సురేష్ అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితులు విమానాశ్రయంలోకి వెళ్లగా వాటిని అధికారులు పరిశీలించి, ఇవి నకిలీవని చెప్పడంతో వారంతా తాము మోసపోయినట్లు లబోదిబోమన్నారు. దీంతో వారంతా సురేష్‌ను కలిసి తమ డబ్బులు తిరిగి ఇవ్వాలన్నారు. అయినప్పటికీ సురేష్ పట్టించుకోకపోవడంతో పాటు మాయమాటలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీంతో బాధితులు కాశీబుగ్గ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు మక్కా సురేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు.

### నలుగురు ఎమ్మెల్యేలకు..
# అతడే.. బినామీ

* ఆ ఎమ్మెల్యేల బ్లాక్ మనీ.. వైట్ చేస్తున్న ఘనుడు
* రియల్ దందా వ్యాపారంలో పెట్టుబడి
* ట్రాన్స్‌ఫర్లు, పోస్టింగ్‌లు కావాలంటే ఆయన మాట.. చెల్లుబాటు
* ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ ఎమ్మెల్యేలతో కుమ్మక్కు
* బడా నాయకులతోనూ దోస్తీ

శ్రీకాకుళం, జులై 3 (వార్త): శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ నలుగురు ఎమ్మెల్యేలకు ఆయనో బినామీ. వారికి చెందిన నల్లధనాన్ని వైట్ చేయడంలో దిట్ట. ఆ ప్రజాప్రతినిధులకు చెందిన కాసులను రియల్ ఎస్టేట్, తదితర వ్యాపారాల్లో పెట్టి లాభాలు చేకూరుస్తుంటాడు. ఆయన జిల్లాలో ఓ పెద్ద రియల్ ఎస్టేట్ బిజినెస్‌మెన్. జిల్లాలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ రియల్ ఎస్టేట్ దందా చేస్తుంటాడు. వివాదాస్పద లేలవుట్లు, భూముల విషయంలో తలదూర్చి గొడవలను సెటిల్‌మెంట్ చేస్తుంటాడు. నలుగురు ఎమ్మెల్యేలకు బినామీ కావడంతో ఆయన మాటకు వారి వద్ద తిరుగుండదు. ట్రాన్స్‌ఫర్లు, పోస్టింగ్‌లలో కూడా చేయిపెడుతూ అందినకాడికి దోచుకుంటున్నాడు. సెటిల్‌మెంట్లు, దందాలు చేయడంలో మంచి దిట్ట. ఈ దందాలన్నీ కూడా విశాఖపట్నంలోనే చేస్తుంటాడు.

ఆ బినామీ ఎవరు.. ఎక్కడ ఉంటాడు.. ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఎవరు? అతని వల్ల నష్టపోయిందెవరు..? త్వరలో 'జాతీయ వార్త'లో సమగ్ర కథనం..

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

**- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్**

**-కొత్తూరులో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధ్యక్షతన ముమ్మర సమీక్ష**

**- హాజరైన ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, రాష్ట్ర నేత హర్షవర్ధన్ రెడ్డి**

**కొత్తూరు, జులై 3(వార్త):** రాబోయే రోజులను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో ఓటర్ల జాబితా సవరణపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఒక కీలక సమీక్షా సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా నేతలతో పాటు నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యతను బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) తీసుకోవాలని సూచించారు. జాబితాలో ఎలాంటి పొరపాట్లు, అక్రమాలకు తావులేకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కోరారు. సమావేశం అధ్యక్షత వహించిన రెడ్డి శాంతి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గ బీఎల్ఏ ఇన్‌చార్జులు, బూత్ కమిటీ కన్వీనర్లు మరింత బాధ్యతాయుతంగా పనిచేసి అర్హులైన ఓటర్ల నమోదు ప్రక్రియను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా పరిశీలకులు, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను, గత ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. ఎన్నికల వేళ ఓటర్ల జాబితా సవరణ అత్యంత కీలకమైనదని, ఇందులో ఏ చిన్న నిర్లక్ష్యానికీ తావు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ కన్వీనర్లు, బీఎల్ఏలు మరియు వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



## శ్రీకాకుళం

### మనోజ్‌కుమార్ సేవలు ఆదర్శం



**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పంజా వీధి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్ వర్మ సేవలు ఆదర్శం అని ఇన్ ఛార్జ్ బ్రాంచ్ మేనేజర్ బాలకృష్ణ అన్నారు. ఆయన స్కేల్ 3 బ్రాంచ్ మేనేజర్ గా పదోన్నతి పై రాజమండ్రి కి బదిలీ పై వెళ్లారు.ఆయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లోకల్ సెక్రటరీ సమదర్శి, నర్తు సంతోష్, కాతిల ప్రసాద్ రెడ్డి, మోహన్, కోమల్, జగన్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకలు




**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** మండపల్లి ఆంధ్ర బాపిస్ట్ చర్చ్ లో ఇండియన్ క్రిస్టియన్ డే వేడుకలు ఘనముగా నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవ సంఘలు పాల్గొన్నాయి. యేసు క్రీస్తు శిష్యులలో 12 మందిలో ఒకరు పరిశుద్ధ తతో భారత దేశానికి కి వచ్చి మతవ్యాప్తి చేసారని అన్నారు. క్రీస్తు యేసు చూపిన ప్రేమ త్యాగము పంచాలని అన్నారు. కార్యక్రమంలో గొల్ల వీధి చర్చ్ అధ్యక్షుడు ప్రత్తి విజయ్ కుమార్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి . డాక్టరు ప్రత్తి అన్వేష్ , ఫాస్టర్ ప్రకాశరావు, డాక్టరు అబ్రహామ్ కొత్తపల్లి , యు.వి. జాన్సన్, భీమో బేహర, దడ్డ ఆనంద రావు. సుందర్ రాజ్, సి. వీర, డేవిడ్ కుమార్, డాక్టరు. జార్జి ముల్లర్. రెవ. రాడా విజయ కుమార్, కె.వి. సాలమన్, ఉంకరి రమేష్, నవీన్ కుమార్ జెన్నా, బొమ్మిది జో గారావు, ప్రత్తి వీరకుమార్ . ఎ. జాన్ తదితరులు పాల్గోన్నారు.అనంతరం సోంపేట మండపల్లి లో సీతయ్య ఫౌండేషన్ అనాధ ఆశ్రామమ్ము లో పండ్లు పంపిణీ చేశారు. 50 మంది నిరుపేద కుటుంబాలకు కిరాణా సరుకులు కిట్లు పంపిణి చేశారు.

### సురేష్‌కుమార్‌కు 'లక్ష్మణ్' పరామర్శ



**మందస, జులై 1(వార్త):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, సోషల్ వర్కర్ కొంచాడ సురేష్ కుమార్ కు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి మోహనరావు హటాత్తుగా మరణించారు. దీంతో సురేష్ కుమార్ ను పలువురు పరామర్శిస్తున్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డు మాజీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ సురేష్ కుమార్ పరామర్శించి, సానుభూతి తెలిపారు. మోహనరావు పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతునికి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు. ఆయనతో పాటు తాళ్ల జానకిరావు కూడా ఉన్నారు.



### బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి

**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని వైస్సార్సీపీ నియోజకవర్గ సమనవ్య కర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు.మున్సిపాలిటీ లో ఎస్ ఐ అర్ కార్యక్రమం పై మున్సిపాలిటీకి చెందిన బి ఎల్ ఏ లు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమం పై ఇప్పటి వరకు జరిగిన ప్రోగ్రెస్ ఇకపై చేయవలసిన పనులు గురించి చర్చించారు, ప్రతీ ఓటు నమోదు తప్పనిసరి అని ఎకలాడ్జ్మెంట్ తీసుకోవటం అదేవిదంగా అన్ని వార్డు లలో ఓటర్లు బదిలీ ముసాయిద జాబితా వచ్చాక వెరిఫికేషన్ ఆపై తీసుకోవాల్సిన చర్యలు మొదలగు విషయాలుపై చర్చించారు. పార్టీ కమిటీల వెరిఫికేషన్ ప్రక్రియ ఈ నెల 7 వ తేది లోగ పూర్తి చేయాలనికోరారు. ఈ నెల 8 న దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ జయంతి వేడుకలు నిర్వహణ పై చర్చించారు.

### టీడీపీ శిక్షణా తరగతులకు సుభాష్ రౌలో

**ఇచ్ఛాపురం జూలై 3 (వార్త):** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న రెండు రోజుల శిక్షణా తరగతులకు ఇచ్ఛాపురం మున్సిపాలిటీ 20 వ వార్డు తెలుగుదేశం సీనియర్ నాయకుడు సుభాష్ రౌలో పాల్గొన్నారు. పార్టీ ఆఫీస్ ఇన్‌చార్జి డి.టి.జనార్దన్ పర్యవేక్షణలో పార్టీ బలోపే తంపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారని తెలిపారు.



## పే రివిజన్ కమిషన్‌ను తక్షణమే నియమించాలి

**- ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు డిమాండ్**



**మందస, జులై 3(వార్త):** ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ, ఉద్యోగులకు అమలు చేస్తామన్న వేతన సవరణను తక్షణం అమలు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మందస మండలంలోని ఏపీటీఎఫ్ మందస శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు బమ్మిడి బైరాగి, బత్తిని రామారావు ఆధ్వర్యంలో ఉద్దాన ప్రాంతం లోని హరిపురం, అంబుగాం, లోహరిబంద, కొత్తపేట, బహడపల్లి, బేతాళపురం, అల్లిమెరక, సువర్ణపురం, కేశుపురం పాఠశాలలను సందర్శించి, ఆయా ఉపాధ్యాయుల సమస్యలు సేకరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పీఆర్సీ ని అమలు చేసేంతవరకు మధ్యంతం భృతిని చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, మోడల్ ప్రైమరీ పాఠశాలలో పీఎస్ హెచ్ఎం పోస్టులను ఎస్ జి టీలకు ప్రమోషన్ ద్వారా ఇవ్వాలన్నారు. 40 మంది విద్యార్థులు దాటిన బేసిక్ ప్రైమరీ పాఠశాలలకు 3వ ఎస్ జి టీ పోస్ట్ మంజూరు చేయాలని, ఇన్ సర్వీస్ టీచర్ లకు టెట్ రద్దు చేయాలని లేనిచో ప్రత్యేక టెట్ నిర్వహణ, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి 1:40 గా తీసుకోవాలి అనే సమస్యల పట్ల ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమంలో వారితో పాటుగా ఏపీటీఎఫ్ మందస కార్యవర్గ సభ్యులు కె.సుందరరావు, డి.చంద్రశేఖర్, కె.చిరంజీవి, డి.రామారావు, పి.తాతారావు, ఎస్.కిరణ్ కుమార్, కె.ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## సోంపేటలో టూవీలర్ మెకానిక్స్ దినోత్సవం



**సోంపేట, జులై 3(వార్త):** సోంపేటలో శుక్రవారం ఇచ్ఛాపురం నియోజకవర్గం టూవీలర్ మెకానిక్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ టూవీలర్ మెకానిక్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేక ఆహ్వానితునిగా ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మెకానిక్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. నైపుణ్యం ఆధారంగా మెకానిక్ వృత్తిని ఎంచుకొని కుటుంబాలను నెట్టుకు వస్తున్న మెకానిక్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. వృత్తిలో మంచిగా రానించినప్పుడు మంచి ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా ఉపయోగించుకొని ద్విచక్ర వాహనాల మరమ్మతులను మరింత నాణ్యతగా చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. వృత్తితో పాటు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ రెడ్డి ని దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

**విజయవంతమైన వైద్య శిబిరం :**

మెకానిక్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు,సభ్యులతో పాటు వైసిపి నేతలు తడక జోగారావు, జక్కం రమేష్, పొందూరు బాలరాజు, పొడుగు కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బయోమెట్రిక్ నమోదు

**- పుస్తకాలు, యూనిఫాంల పంపిణీలో పారదర్శకతకు ప్రభుత్వం చర్యలు**

**- దూకులపాడు పాఠశాలలో ఎస్ఆర్‌క్యూఎం కిట్స్ ప్రక్రియ నిర్వహణ**

**నరసన్నపేట, జులై 3(వార్త):** దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎస్ఆర్‌క్యూఎం కిట్స్‌కు సంబంధించిన బయోమెట్రిక్ నమోదు ప్రక్రియను నిర్వహించారు. ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీలో పారదర్శకత తీసుకురావడంతో పాటు ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఉండేలా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరి బయోమెట్రిక్ వివరాలను నమోదు చేశారు. ప్రభుత్వం అందించే విద్యా సామగ్రి అర్హులైన ప్రతి విద్యార్థికి సకాలంలో చేరేలా ఈ విధానం దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. బయోమెట్రిక్ నమోదు ప్రక్రియను ఎస్-ఎస్ఏ, సీఆర్ఎంటీ ప్రతినిధులు పర్యవేక్షించగా, విద్యార్థుల వివరాలను క్రమబద్ధంగా నమోదు చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.








## బహడపల్లి ఎంప్లాయిస్ యూనియన్ ఉదారత.. విద్యార్థులకు డైరీల పంపిణీ

**- గుర్తింపు కార్డులు ఇవ్వడానికి హామీ**

**మందస, జులై 3(వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బహడపల్లి గ్రామానికి చెందిన సుమారు 70మంది ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పడిన బహడపల్లి ఎంప్లాయిస్ యూనియన్(బీఈయూ)గా ఏర్పడింది. యూనియన్ ఆర్థిక సహకారంతో బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థులకు సుమారు రూ.15 వేల రూపాయలు విలువ చేసే డైరీలను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డోల కేశవరావు మాట్లాడుతూ బహడపల్లి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులందరినీ అభినందిస్తున్నామని, ఇలాంటి ఉద్యోగ సంఘాలతో పాఠశాలను మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చునన్నార. భవిష్యత్తులో బీఈయూ సహాయ సహకారాలను మరింతగా అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో బహడపల్లి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సార చిరంజీవి మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన సుమారు 20,000 రూపాయలు విలువచేసే ఐడి కార్డులను ప్రతి ఒక్క విద్యార్థికి అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బహడపల్లి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులందరికీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెచ్ఎం, ఎస్ఎంసి సభ్యులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బహడపల్లి ఎంప్లాయిస్ యూనియన్ క్యాషియర్ వంకల మోహనరావు, మాజీ అధ్యక్షుడు సార అప్పారావు, సభ్యులు సాలిన లక్ష్మీనారాయణ, సార హేమరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసి చైర్మన్ కరగాన వల్లభరావు పాల్గొన్నారు.

## పిరువాడలో కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ

**- ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**పోలాకి, జులై 3(వార్త):** పిరువాడ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు శుక్రవారం ఆలయానికి విచ్చేసిన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం విజయవంతంగా నిర్వహించడం పట్ల గ్రామస్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి మాజీ జడ్పీటీసీ సభ్యులు గొండు రామన్న, మండల పార్టీ అధ్యక్షుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పీఏసీఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, యూనిట్ ఇన్‌చార్జి గొండు మురళీ-చైతన్య, దంత సింహాచలం, యారబాటి ఎర్రంనాయుడు, గుండ హరికృష్ణ, గొండు వెంకటరమణ, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

# రోడ్లు బాగు చేశాకే..

# చేనులువలస ఇసుక ర్యాంపు ప్రారంభించాలి

**- బుచ్చిపేట గ్రామస్థుల డిమాండ్ -అక్రమ ఇసుక డంపింగ్, భూగర్భ జలాలపై విచారణ కోరుతూ ఆందోళన**

**నరసన్నపేట, జులై 3(వార్త):** నరసన్నపేట నియోజకవర్గంలోని చేనులువలస ఇసుక ర్యాంపు కార్యకలాపాల వల్ల గ్రామ రహదారులు దెబ్బతినడంతో పాటు వ్యవసాయానికి నష్టం జరుగుతోందని ఆరోపిస్తూ బుచ్చిపేట గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా గ్రామ రహదారులను పూర్తిస్థాయిలో మరమ్మతు చేసిన తర్వాతే ఇసుక ర్యాంపును తిరిగి ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. గ్రామస్థుల కథనం ప్రకారం, చేనులువలస ఇసుక ర్యాంపు నుంచి తవ్విన ఇసుకను మడపం ప్రాంతంలో అక్రమంగా డంప్ చేసి, అక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. భారీ లారీలు, ట్రాక్టర్ల రాకపోకల కారణంగా గ్రామంలోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామస్థులు ఇసుక రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పుడు పోలీసులు ప్రజలపైనే ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక బుచ్చిపేట పరిసర ప్రాంతాల్లోని జీడితోటలకు సాగునీటి సమస్య తీవ్రంగా మారిందని రైతులు తెలిపారు. ఇసుక ర్యాంపులో 20 నుంచి 30 అడుగుల లోతు వరకు తవ్వకాలు నిర్వహించడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయి జీడితోటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. రోడ్ల మరమ్మతులు పూర్తయ్యే వరకు ఇసుక ర్యాంపు కార్యకలాపాలను నిలిపివేయాలని, అక్రమ ఇసుక డంపింగ్, రవాణాపై సమగ్ర విచారణ చేపట్టాలని, తవ్వకాల వల్ల భూగర్భ జలాలు, జీడితోటలపై పడుతున్న ప్రభావాన్ని అధికారులు పరిశీలించాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చేనులువలస ఇసుక



ర్యాంపు నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ ప్రజల చేపట్టాలని బుచ్చిపేట గ్రామస్థులు ప్రభుత్వాన్ని
అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు కోరుతున్నారు.

## దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**- వ్యాపారులకు అవగాహన కల్పించిన ఎస్సై గణేష్**

**- చోరీలు, ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచన**



**నరసన్నపేట, జులై 3(వార్త):** నరసన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నరసన్నపేట ఎస్సై గణేష్ సూచించారు. శుక్రవారం ప్రధాన రహదారితో పాటు పోలాకి రహదారిలోని పలు వ్యాపార సంస్థలను సందర్శించి షాపు యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ, దుకాణాల భద్రతతో పాటు ప్రధాన రహదారి కూడా స్పష్టంగా కనిపించే విధంగా సీసీ కెమెరాలను అమర్చాలని సూచించారు. దీనివల్ల చోరీలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర నేర ఘటనలపై త్వరితగతిన విచారణ చేపట్టేందుకు పోలీసులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో చోరీలు, ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వ్యాపారులు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి దుకాణంలో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వ్యాపారుల సహకారంతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని ఎస్సై పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- పంచాయతీ సిబ్బందికి స్పెషల్ ఆఫీసర్ కె.వి. ప్రసాదరావు హెచ్చరిక**


**- తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్ల సమస్యలపై అసంతృప్తి**



**నరసన్నపేట, జులై 3(వార్త):** విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, బాధ్యులపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని నరసన్నపేట పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కె.వి. ప్రసాదరావు హెచ్చరించారు. శుక్రవారం నరసన్నపేట పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో పంచాయతీ సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇటీవల తాగునీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, పారిశుద్ధ్య సేవలకు సంబంధించి ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం పంచాయతీ సిబ్బంది బాధ్యత అని, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం సహించబోమని స్పష్టం చేసిన ఆయన, ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని స్పెషల్ ఆఫీసర్ కె.వి. ప్రసాదరావు హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**నరసన్నపేట, జులై 3(వార్త):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడేందుకు ప్రతి విద్యార్థి తనవంతు కృషి చేయాలని నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పి. లత సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని విద్యార్థులకు వివరించారు. కళాశాల ఆవరణతో పాటు తమ ఇళ్ల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోలాకి అధ్యాపకురాలికి డాక్టరేట్

**- ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి మాడుగుల లతకు పీహెచ్‌డీ ప్రదానం**

**- అభినందనల వెల్లువ**



**పోలాకి, జులై 3(వార్త):** పోలాకి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న మాడుగుల లతకు శుక్రవారం విశాఖపట్నంలోని ాూఅస్త్రత్రీఖ ఖఅఅజవతీంఱఎ డాక్టరేట్ (పీహెచ్‌డీ) ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆమెకు కుటుంబ సభ్యులు, సహచర అధ్యాపకులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు. సారవకోట మండలం అలుదు గ్రామానికి చెందిన మాడుగుల లత, పరిశోధన పట్ల అంకితభావం, పట్టుదలతో "మహిళా వ్యవసాయ కూలీల సామాజిక-ఆర్థిక స్థితి" అనే అంశంపై పరిశోధన నిర్వహించి డాక్టరేట్‌ను పొందారు. ఈ పరిశోధనను ప్రొఫెసర్ డి. పుల్లారావు పర్యవేక్షణలో పూర్తి చేశారు. లత తండ్రి సింహాచలం, దివంగత తల్లి భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు ఆమె సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. విద్యా రంగంలో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సహచర అధ్యాపకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మాడుగుల లత సాధించిన డాక్టరేట్ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యా, పరిశోధన రంగాల్లో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## మూడేళ్లైనా పూర్తి కాని జలజీవన్ మిషన్ పనులు

**- ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేసినా అందని తాగునీరు**

**- త్వరగా పనులు పూర్తి చేసి సరఫరా ప్రారంభించాలని గ్రామస్థుల విజ్ఞప్తి**

**జలుమూరు, జులై 3(వార్త):** జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో జల జీవన్ మిషన్ కింద చేపట్టిన తాగునీటి పనులు మూడేళ్లు గడిచినా పూర్తి కాకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని పనులు ప్రారంభించినప్పటికీ, ఇప్పటి వరకు నీటి సరఫరా ప్రారంభం కాలేదని వాపోతున్నారు. పథకంలో భాగంగా గ్రామంలోని సీసీ రోడ్లు, కాలువలు తవ్వి పైపులైన్లు వేశారు. అయితే ఇళ్ల వద్ద కుళాయిలు ఏర్పాటు చేసినప్పటికీ, ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి ఇవ్వాల్సిన ప్రధాన పైప్‌లైన్ అనుసంధానం పూర్తి చేయకపోవడంతో తాగునీరు అందడం లేదని గ్రామస్థులు తెలిపారు. దీంతో వేసిన పైపులు నిరుపయోగంగా మారి పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల చిన్న గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతుండగా, ప్రధాన గ్రామపంచాయతీ అయిన శ్రీముఖలింగంలో మాత్రం పనులు పూర్తికాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. జల జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి దాదాపు



ఏడాదిన్నర దాటినా గుక్కెడు తాగునీరు కూడా అందడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ, మండల పరిషత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, గ్రామంలో తాగునీటి సరఫరాను ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే పనుల్లో జరిగిన జాప్యంపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డ్రంకెన్‌డ్రైవ్ కేసుల్లో ..

# ముగ్గురికి రూ.10 వేల జరిమానా

**- మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ఎస్సై జి.రంజిత్ హెచ్చరిక**




**పోలాకి, జులై 3(వార్త):** మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానం ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు పోలాకి ఎస్సై జి. రంజిత్ తెలిపారు. గురువారం పోలాకి పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణలో భాగంగా ఇటీవల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న ముగ్గురిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అనంతరం నిందితులను గురువారం నరసన్నపేట న్యాయస్థానంలో హాజరుపరచగా, సివిల్ జడ్జి ఎస్. వాణి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని ఎస్సై సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా వినియోగదారుల క్లబ్‌ల మాస్టర్ ట్రైనర్‌గా

# ఎల్.వి.వెంకటాచలం నియామకం

**ఈ నెల 8,9 తేదీల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వర్చువల్ శిక్షణకు హాజరు**



**పలాస, జులై 3(వార్త):** వినియోగదారుల హక్కులపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించి, పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్బులను మరింత బలోపేతం చేయడానికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా మెలియాపుట్టి మండలం కరజాడ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు పనిచేస్తున్న ఎల్.వి.వెంకటాచలంను జిల్లా వినియోగదారుల క్లబ్బుల మాస్టర్ ట్రైనర్‌గా నియమించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రవిబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న వినియోగదారుల క్లబ్బుల ద్వారా నిర్వహించాల్సిన కార్యక్రమాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (క్యాలెండర్) రూపొందించింది. ఈ కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించే"నో బ్యాగ్ డే" సందర్భంగా సమర్థవంతంగా అమలు చేసే విధానంపై మాస్టర్ ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8,9 తేదీల్లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వర్చువల్ శిక్షణ కార్యక్రమానికి ఎల్.వి.వెంకటాచలం హాజరు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ ఆదేశాలు జారీ చేశారు. శిక్షణ అనంతరం జిల్లాలోని సుమారు వంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న వినియోగదారుల క్లబ్బుల ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులకు శిక్షణ అందించి, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను"నో బ్యాగ్ డే"కార్యక్రమాల ద్వారా సమర్థవంతంగా అమలు చేసేలా మార్గనిర్దేశనం చేయనున్నారు.

## రేషన్ డిపో పనితీరుపై విమర్శలు



**సోంపేట, జులై 3(వార్త):** సోంపేటలోని పాత స్టేట్ బ్యాంకు వీధిలో గల పౌరసరఫరాల శాఖ రేషన్ డిపో పనితీరు పట్ల వినియోగదారులు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. డిపో డీలర్ పనివేళలను సక్రమంగా పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. అనేకమంది వినియోగదారులు ఉదయం,సాయంత్రం వేళల్లో డిపో వద్దకు వచ్చి పడిగాపులు కాస్తున్నారు. డిపో తెరవమని డీలర్ను కోరుతున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి డిపో పనితీరును మెరుగుపరచాలని డీలర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వార్షిక కార్యాచరణ ప్రణాళిక పై శిక్షణ




**సోంపేట, జులై 3(వార్త):** సోంపేట వెలుగు కార్యాలయంలో శుక్రవారం వార్షిక కార్యాచరణ ప్రణాళిక పై రెండు రోజులు శిక్షణ కార్యక్రమం శుక్రవారం కొనసాగింది. వెలుగు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాదులు, ఆస్తుల సృష్టిపై చర్చించారు.మండలంలో 2010 స్వయం శక్తి సంఘాలు, 53 గ్రామ సంఘాలు, సభ్యులు,రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య అభివృద్ధి దిశగా పయనించడానికి అవసరమైన వనరులు సమకూర్చుకోవడానికి అనుసరించవలసిన ప్రణాళికలపై చర్చించారు. ప్రతి గ్రామ సంఘం నుంచి 15 మంది మహిళ పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు అవసరమైన కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సనపల ప్రసాదరావు, సీసీలు టి. శ్రీనివాసరావు,బీ. పాపారావు, జె.శ్రీనివాసరావు, అకౌంటెంట్లు భారతి,రాజేశ్వరి, సంతోష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెట్రోల్‌బంక్ ద్వారా మెరుగైన సేవలు



**సోంపేట, జులై 3(వార్త):** సోంపేట పట్టణంలో కొత్తగా ఏర్పాటు అవుతున్న ప్రభుత్వ పెట్రోల్ బంక్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పలాస ఆర్డిఓ బి. అప్పలరాజు పేర్కొన్నారు. స్థానిక తహసిల్దారు బి.అప్పలస్వామి తో కలిసి శుక్రవారం పెట్రోల్ బంక్ పనులను పరిశీలించారు. బంకు కాంట్రాక్టర్,నిర్మాణదారులతో మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. బంకు నిర్మాణ డిజైన్ కు అనుగుణంగా చక్కగా నిర్మాణం జరగాలని అన్నారు. నిర్మాణ పనుల పురోగతి,స్థల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు మొదలైన అంశాలను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సి ఎస్ డి టి కూర్మారావు, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నరసింగపల్లి పాఠశాలను ఎంఈవో తనిఖీ

**- నాణ్యమైన బోధన అందించాలని సూచన**

**- రికార్డులు పరిశీలించి సంతృప్తి**

**నరసన్నపేట, జులై 3(వార్త):** నరసింగపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) ఉప్పాడ శాంతారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యా బోధన, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎంఈవో, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో మరింత విశ్వాసం పెరిగేలా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు ఆసక్తికరంగా, సులభంగా అర్థమయ్యే విధంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించిన ఆయన, స్వయంగా తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు. విద్యార్థులు చురుకుగా స్పందించడాన్ని అభినందించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుదలకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని ఎంఈవో ఉప్పాడ శాంతారావు పేర్కొన్నారు. తనిఖీ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, జులై 3 (వార్త):** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం బ్రాహ్మణతర్లాలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరయ్యారు. పలాస నియోజకవర్గం పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామంలో నిర్వహించిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే పాల్గొని అర్హులైన రైతులకు పట్టాదారు పాసుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు మరింత భద్రత కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను అందజేస్తోందని తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డులు పారదర్శకంగా, శాశ్వతంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భూ సమస్యల పరిష్కారం, వ్యవసాయాభివృద్ధి, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలాస తాసిల్దార్ బి శ్రీదేవి, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, ఏం సి చైర్మన్ మల్ల శ్రీనివాస్, పలాస పిఏసిఎస్ అధ్యక్షులు పలాస పిఎస్ సిఎస్ అధ్యక్షులు వంకల కూర్మారావు, టిడిపి మండల అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్ నాయుడు, యాదగిరి, మురళి, కృష్ణారావు, సుధాకర్, అధికారులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామ పెద్దలు, కుమార్, కార్యదర్శి దువ్వాడ సంతోష్ నాయుడు, హర్ష బమ్మిడి ఆనందు, ప్రభుదాస్, సంబంధిత రెవెన్యూ స్థానికులు పాల్గొన్నారు

## దోమల నియంత్రణకు ప్రతి శుక్రవారం 'డ్రై డే'

**- ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు**
**- స్థానికులకు అవగాహన కల్పించిన ఎం.ఎల్.హెచ్.పి దుప్పల యమున**



**నరసన్నపేట, జులై 3(వార్త):** దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎం.ఎల్.హెచ్.పి దుప్పల యమునా సూచించారు. శుక్రవారం 'డ్రై డే--ఫ్రైడే' కార్యక్రమంలో భాగంగా నరసన్నపేటలో స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటి ఆవరణలోని కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. దోమలు నిల్వ నీటిలోనే ఎక్కువగా వృద్ధి చెందుతాయని, ప్రజలంతా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే దోమల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిస్తూ నీటి నిల్వలను తొలగించడం ద్వారా అంటువ్యాధుల నివారణకు సహకరించాలని ప్రజలను కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా కాపాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొని స్థానికులకు దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.

## నేడు ఆ నలుగురు ట్రస్ట్ 8వ వార్షికోత్సవం




**మందస, జులై 3(వార్త):** ఆ నలుగురు ట్రస్ట్ 8 వార్షికోత్సవం ఈ నెల 10న నిర్వహిస్తున్నట్టు ఆ నలుగురు ట్రస్ట్ ప్రతినిధులు చెప్పారు. శనివారం ఉదయం 10 గంటలకు పలాస కాష్యూలేబర్, రైస్ మిల్లర్ లేబర్ యూనియన్ ఆఫీస్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యుడు సానా ఈశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష హాజరవుతారని, పలాస పరిసర ప్రాంతాలలో డయాలసిస్, తలసేమియా, మరి కొన్ని వ్యాధిలతో బాధపడే వారిని దృష్టిలో పెట్టుకొని ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ముఖ్యంగా యువత స్వతహాగా వచ్చి ఈ కార్యక్రమంలో రక్తదానం చేస్తారని ఆ నలుగురు ట్రస్ట్ ద్వారా కోరుతున్నామని, మరిన్ని వివరాలకు ఈ నెంబర్లకు 8500273573, 9494874383 సంప్రదించాలని వారు కోరారు.

## రక్తదానం చేయండి..

## ప్రాణదాతలుగా మారండి

**పలాస, జులై 3 (వార్త):** రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా మారాలని ఆ నలుగురు ట్రస్టు సభ్యులు సానా ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పలాస శనివారం ఉదయం 10 గంటలకు ఆ నలుగురు ట్రస్ట్ 8 వార్షికోత్సవ సందర్భంగా పలాస కాష్యూలేబర్ ఒ రైస్ మిల్లర్ లేబర్ యూనియన్ ఆఫీస్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు సానా ఈశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరవుతారని, పలాస పరిసర ప్రాంతాలలో డయాలసిస్, తలసేమియా మరికొన్ని వ్యాధితో బాధపడే వారిని దృష్టిలో పెట్టుకొని, ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా యువత స్వతహాగా వచ్చి ఈ కార్యక్రమంలో రక్తదానం చేస్తారని, ఆ నలుగురు ట్రస్ట్ నుండి కోరుతూ మరిన్ని వివరాలకు ఈ నెంబర్లకు 8500273573, 9494874383 సంప్రదించాలని కోరారు.






## చట్టాలపై అవగాహనే..

# సురక్షిత సమాజానికి పునాది

**- డి.ఎస్.పి భవాని**

**పలాస, జులై 3(వార్త):** విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాశిబుగ్గ డి.ఎస్.పి భవాని పేర్కొన్నారు. పలాస పట్టణంలోని మదర్ థెరీసా హైస్కూల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. "విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనే సురక్షిత సమాజానికి పునాది" అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, మహిళల భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పలాస డీఎస్పీ భవాని నాయకత్వం వహించగా, సీఐ రామకృష్ణ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఏపీటీపీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబురావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు భారతీయ చట్టాల ప్రాముఖ్యత, విద్యార్థుల హక్కులు, బాధ్యతలు, సైబర్ నేరాల నివారణ, మహిళలు, బాలికల భద్రత, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని, ఇందుకోసం 112 పోలీసు అత్యవసర సేవలు, 181 మహిళల హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు. శక్తి యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథి వజ్జ బాబురావు మాట్లాడుతూ విద్యతో పాటు చట్టాలపై అవగాహన కూడా ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు. చట్టాలను గౌరవించడం, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం ద్వారా ఆదర్శ పౌరులుగా ఎదగాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులను సంప్రదించే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. డీఎస్పీ భవాని మాట్లాడుతూ విద్యార్థుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న భద్రతా చర్యలను సద్వినియోగం చేసుకోవాలని, ఏ చిన్న ఘటననైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వజ్జ గంగాభవాని మాట్లాడుతూ విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యం, బాధ్యత, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సేఫ్టీ వింగ్ సిబ్బంది, శక్తి బృంద సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో..

# వృద్ధాశ్రమం, గోశాల నిర్మాణానికి శంకుస్థాపన

**కొత్తూరు, జులై 3(వార్త):** కొత్తూరు గ్రామంలో వృద్ధాశ్రమం, గోశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. సమాజంలో నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు, అలాగే గోసంరక్షణే ధ్యేయంగా ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వైద్య కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ మల్లా మాధవరావు (మల్లా విశ్వనాథం సోదరులు) తమ స్వచ్ఛంద సౌజన్యంతో ఈ సేవానిరతిని ప్రతిపాదించడమే కాకుండా, ఈ ఆశ్రమం, గోశాల నిర్మాణాలకు అవసరమైన విలువైన భూమిని కూడా ఆయనే దాతృత్వంతో విరాళంగా అందించడం విశేషం. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసి వరప్రసాద్,లోతుగెడ్డ తాతబాబు , పొగిరి రవి , పడాల వెంకటకృష్ణ , చోడవరపు విజయ,స్థానిక గ్రామ పెద్దలు హాజరయ్యారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అతిథులందరూ కలిసి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన రాయిని ప్రతిష్టించారు. మల్లా మాధవరావు నిరంతరం అనేక దైవ, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజానికి అపారమైన సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలోనే, కొత్తూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులు, సందర్శకుల భోజన సౌకర్యం నిమిత్తం అక్కడ ఒక రేకుల షెడ్ నిర్మాణానికి కూడా తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఆయన ముందుకు రావడం అభినందనీయం. సమాజ సేవ పట్ల మాధవరావు చూపుతున్న నిబద్ధత మరియు మానవత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని గ్రామస్తులు కొనియాడారు. ఆయన తలపెట్టిన ఈ సేవా యజ్ఞం విజయవంతం కావాలని, ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తినింపాలని కొత్తూరు గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## అశ్రు నయనాల మధ్య 'దివాకర్' అంత్యక్రియలు

**- 'దాసరి' చివరి చూపునకు భారీగా వచ్చిన ప్రజలు**



**మందస, జులై 3(వార్త):** దాసరి దివాకర్ అంత్యక్రియలు ప్రజలు అశ్రు నయనాల మధ్య జరిగాయి. మందస పట్టణ ంలోని బోయివీధికి చెందిన ఏపీఎస్పీ కానిస్టేబుల్ దాసరి దివాకర్ అనారోగ్యంతో విజయవాడలో మరణించారు. దివాకర్ మృతదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్లో మందసకు తీసుకువచ్చారు. అప్పటికే దివాకర్ మృతదేహం కోసం ఎదురు చూసిన ప్రజలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అంబులెన్స్ నుంచి మృతదేహన్ని కిందకు దించగానే అందర్నీ కన్నీటికి గురయ్యారు. దివాకర్ అమర్హే.. అంటూ నినాదాలు చేశారు. వందలాది మంది దాసరి కుటుంబం అభిమానులు, దివాకర్ స్నేహితులు, బంధువులు, క్లాస్మేట్స్ దివాకర్ మృతదేహాన్ని చూసి.. బరువెక్కిన హృదయాలతో సాగనంపడానికి సిద్ధమయ్యారు. దివాకర్ ను చివరిసారిగా చూడడానికి వచ్చిన ప్రజలతో ఆయన స్వగృహంతో పాటు పరిసరాలు నిండిపోయాయి. సంప్రదాయాల అనంతరం ప్రజలు దివాకర్ అమర రహే.. అమర్ రహే.. అంటూ నినాదాలు చేస్తూ మందస పురవీధుల గుండా సాగనంపారు. స్మశానం కూడా ప్రజలతో నిండిపోయింది. దివాకర్ తండ్రి ఖగేశ్వరరావు మందస సర్పంచ్ గా పని చేయగా.. రాజకీయాల్లో ఆయన తనదైన శైలిలో ముద్ర వేశారు. ఖగేశ్వరరావు కూడా ఆకస్మాత్తుగానే మరణించారు. దీంతో పలువురు నాయకులు, అధికారులు దాసరి దివాకర్ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## సొంత నిధులతో మండపం నిర్మాణం



**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** బాలకృష్ణపురం గ్రామం రహదారి ప్రాంతంలో చింతామణి అమ్మ వారి గుడి దరిలోఆ ప్రాంత బాటసారులకు , ఆ గ్రామంలో వ్యవసాయ పనులు చేసేవారికి, ఆ ప్రాంతంలో రోజు దినసరి పనులు గూర్చి వెళ్ళే బాటసారులకు, ఆ దారిలో ప్రయాణించే ఆయా ప్రాంతంలో ఉన్న గ్రామంలో ప్రజలు, ముఖ్యంగా బాలకృష్ణా పురం పంచాయితీ ప్రజలు సౌకర్యం నిమిత్తం ఎంపీటీసీ కాళ్ల గోపాలరావు మాజీ ఎంపీటీసీ కాళ్ల నీలవేణి దంపతులు సౌజన్యంతో మండపం నిర్మించారు. గోపి అమ్మ నాన్న గంగయ్య సీతమ్మ ల జ్ఞాపకార్థం గా నిర్మించిన ప్రజామండం సుమారు రూ. 1.50 గోపి స్వంత నిధులు తో నిర్మించారు. పూజ చేసి ప్రజలు కి అంకితం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కతఢిల్లీరావు ఎపి రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ దక్కత కామేశ్వరరావురెడ్డి,పి. బాబ్జీరావు, ఎస్ సహదేవ్ రెడ్డి, ఎం.సూర్యనారాయణ రెడ్డి, బి.లోహిదాస్, బి.మోహనదాస్ దంపతులు, కె.రామరావు, పి.చంద్రశేఖర్, పి.గిరిబాబుఎం.పరమేశ్, తరుణి బెహరా, నల్ల అనిల్,గణపతి, కురయ్య, కృష్ణ, రమేష్, పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్న మృతికి సంతాపం



**పలాస, జులై 3(వార్త):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విప్లవ సాంస్కృతి ఉద్యమంలో చెరగని ముద్రను వేసి అరుణోదయ నాగన్నగా ప్రసిద్ధిని పొందిన కామ్రేడ్ పరకాల నాగన్న మృతికి అరుణోదయ శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. కామ్రేడ్ నాగన్న తన బాల్యం నుంచీ శుక్రవారం తుది శ్వాసను విడిచే వరకూ విప్లవ సాంస్కృతి ఉద్యమాలతోనే కొనసాగారని, ఆయన ఆట, పాట, మాట విప్ల ఉద్యమానికే అంకితమైందని అరుణోదయ శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామారావు, సోమేశ్వరరావులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మంలోని తన అద్దె ఇంట్లో కామ్రేడ్ నాగన్న మృతి చెందారని, ఆయన మృతి సాంస్కృతి ఉద్యమానికి తీరని లోటని వారన్నారు. శ్రీకాకుళ పోరాట చరిత్రను నాగన్న తన గొంతులో వినిపించి వేలాదిమంది ప్రజలను ఉత్తేజపరిచారని, ఉద్దానం ప్రజల్లో నూతన ఉత్తేజాన్ని నింపారని, సోంపేట కాకరపల్లి ఉద్యమాల ఉత్తేజానికి పాటలను తాను రాసి, పాడిన పాటలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో ఉత్తేజాన్ని నింపుతూనే ఉంటాయన్నారు. అరుణోదయ వ్యవస్థాపకుల్లో ఒకరైన కామ్రేడ్ నాగన్న చూపిన మార్గంలోనే విప్లవ సాంస్కృతిక కర్తవ్యంగా అరుణోదయ తమ నడకను సాగిస్తుందని, అదే ఆయనకు అర్పింపించే నిజమైన నివాళి అవుతుందని రామారావు, సోమేశ్వరరావు ఆ ప్రకటనలో నివాళులర్పిస్తూ పేర్కొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్

**- 27 వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, జులై 3 (వార్త):** ప్రజా దర్బార్లో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం పలాసలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆమె ప్రతి వినతిని ఓర్పుతో ఆలకించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, సమస్యల పరిష్కారంలో వేగం పెంచడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి సమస్యను బాధ్యతగా స్వీకరించి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పలాస నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పనిచేయడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా దర్బార్లో మొత్తం 27 వినతులు అందాయి. వీటిలో పెన్షన్ సమస్యలు, రహదారుల నిర్మాణం, మరమ్మతులు, భూ సమస్యలు, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన వినతులు, ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందాయి. అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి, త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటికి వేగంగా పరిష్కారం చూపేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక పాలన అందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కృష్ణమూర్తి రెడ్డికి అభినందన



**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 40 గంటల మీడియేషన్ ప్రోగ్రాంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ న్యాయవాది డి. కృష్ణమూర్తి కు శుక్రవారం ఇచ్ఛాపురం కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి కే. శ్రీనివాసు చేతుల మీదుగా సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ ఏడాది జనవరి లో 5 రోజుల పాటు శ్రీకాకుళం లో జరిగిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఇచ్ఛాపురం అసోసియేషన్ న్యాయవాది డి కృష్ణమూర్తి శిక్షణ పొందారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణయ్య రెడ్డి సెక్రటరీ రాంబాబు ట్రెజరర్ అర్. దేవరాజు రెడ్డి బైరాగి రెడ్డి న్యాయవాదులు అభినందించారు.

# మెకానిక్‌ల సేవలు అమూల్యం

**- శ్రీ విజయదుర్గ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు**

**-సమాజానికి మెకానిక్‌ల సేవలు అమూల్యం**

**-యూనియన్ నాయకులు**



**కొత్తూరు, జులై 3(వార్త):** ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా కొత్తూరులో 'శ్రీ విజయదుర్గ మెకానిక్ యూనియన్ అసోసియేషన్' ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

మండల పరిధిలోని మెకానిక్‌లు పెద్ద సంఖ్యలో హాజరై తొలుత ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. సమాజ గమనంలో, వాహనాల సజావుగా సాగే నిర్వహణలో మెకానిక్‌ల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆటోమొబైల్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక మార్పులను మెకానిక్‌లు అందిపుచ్చుకోవాలని సూచించారు. నిరంతరం కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారానే వృత్తిలో మరింత రాణించగలరని పేర్కొన్నారు. మెకానిక్‌ల ఐక్యతే తమ బలమని, వృత్తి గౌరవాన్ని కాపాడుకుంటూ పరస్పర సహకారంతో అందరూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయదుర్గ మెకానిక్ యూనియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చంద్రరావుతో పాటు ప్రముఖ నాయకులు పైల భాస్కరరావు, సన్నిబోయిన వెంకటరమణ, చోడవరపు భాస్కరరావు, పొగిరి లక్ష్మణ్, జి. రాంబాబు, ఎ. దేవ నాయుడు, వి. రమేష్ మరియు మండలంలోని అధిక సంఖ్యలో యూనియన్ సభ్యులు, మెకానిక్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమ్మవారి ఆలయానికి విరాళం



**కంచిలి, జులై 3 (వార్త):** భోగాబని పంచాయతీ ఉప్పర బొనమాలి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నిమ్మాసిని అమ్మవారి దేవాలయానికి పలువురు వైసీపీ నాయకులు శుక్రవారం 20 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. ప్రముఖ నాయకులు కంచిలికి చెందిన కొత్తకోట శేఖర్, గొల్ల కంచిలికి చెందిన మద్దిల ధర్మారావు,బతకల ధర్మారావు, దుబ్బ రామయ్య కలసి ఈ విరాళాన్ని అందజేశారు. భవిష్యత్తులోనూ ఆలయం అభివృద్ధికి అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు ఈ నలుగురిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## తలసేమియా బాధితులకు శ్రీకాకుళంలో పరీక్షలు



**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** జిల్లా వ్యాప్తంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వందల మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిమిత్తం విశాఖపట్నం కనీసం 4-5 సార్లు తీసుకొని వెళ్తే గాని తలసేమియా టెస్టింగ్ సర్టిఫికెట్ మంజూరు కానీ పరిస్థితిలలో ఇబ్బంది పడుతున్న అనేకమంది చిన్న పిల్లలకు ఉపయోగపడే విదంగా శ్రీకాకుళంలోనే తలసేమియా టెస్టింగ్ ఏర్పాటు చేయగలరని జూన్ 22 న కలక్టరేట్ గ్రివియన్స్ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్య కర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి పిర్యాదు చేసారు. ప్రస్తుతం ఉన్న ల్యాబ్ సదుపాయం నకు అదనంగా ఇంకొన్ని ఎక్విప్మెంట్ చేర్చి టెస్టింగ్ ఫెసిలిటీ పూర్తి స్థాయిలో అందుబాటులో తీసుకొని రాగలరని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించి వెంటనే ఆయా పరికరాలు ఏర్పాటు చేయించి తలసేమియా టెస్టింగ్ సదుపాయం ఇకపై ప్రతీ గురువారం శ్రీకాకుళం రిమ్స్ లో తలసేమియా పరీక్షలు, పెన్షన్ కొరకు సర్టిఫికెట్ ఏర్పాటు జరుగుతుందని తెలియజేసారని చెప్పారు. ఫోన్ ద్వారా సంబందించిన అధికారులు తెలియజేసారని అన్నారు. వైద్యం , మందులు కూడా అందజేస్తారని అన్నారు. ఈ టెస్టింగ్ సదుపాయం ప్రజలకు సమాచారం తెలియక చాలా మంది విశాఖపట్నం, హైదరాబాద్ ఒడిస్సా లోని దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇకపై జిల్లా కేంద్రం రిమ్స్ లో సేవలు పొందాలని కోరారు. స్పందించిన అధికారులు కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## జేసీఐ ప్రొవిజనల్ జోన్ ట్రైనర్‌గా జైదేవ్



**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** జేసీఐ ఇచ్ఛాపురం చరిత్రలో మరో చిరస్మరణీయ ఘట్టం నమోదైంది. జేసీఐ ఇచ్ఛాపురానికి చెందిన జేఎఫ్ఎం కాళ్ల జైదేవ్ సంస్థ చరిత్రలోనే మొట్టమొదటి ప్రొవిజనల్ జోన్ ట్రైనర్ గా అర్హత సాధించి విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించినజోన్ ట్రైనర్స్ వర్క్‌షాప్ 2026 లో నాలుగో రోజునే జోన్--4 నుంచి తొలి ప్రొవిజనల్ జోన్ ట్రైనర్‌గా అర్హత సాధించడం ద్వారా ఆయన అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. ఈ విజయం వెనుక నాలుగు రోజుల పాటు నిద్రలేని రాత్రులు, నిరంతర శ్రమ, క్రమశిక్షణ, నిరంతర అభ్యాసం, కఠినమైన మూల్యాంకనాలను విజయవంతంగా అధిగమించిన అంకితభావం దాగి ఉంది. ఆయన సాధించిన ఈ విజయం జేసీఐ సిద్ధాంతాలకు, నాయకత్వ విలువలకు, సేవా భావానికి ప్రతీకగా నిలిచింది.

ఈ సందర్భంగా జేసీఐ ఇచ్ఛాపురం అధ్యక్షులు జేఎఫ్ఎం బోయిన శ్రావణ్ కార్యవర్గ సభ్యులు జేసీఐ సభ్యులందరూ జైదేవ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన నేషనల్ ట్రైనర్ గా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి జేసీఐ ఇచ్ఛాపురం, జోన్--4తో పాటు జేసీఐ ఇండియాకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. జేఎఫ్ఎం జైదేవ్ సాధించిన ఈ ఘన విజయం వ్యక్తిగత విజయమే కాకుండా, జేసీఐ ఇచ్ఛాపురం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని. ఆయన సాధన యువ జేసీలకు స్ఫూర్తిదాయకంగా నిలిచి, నాయకత్వం శిక్షణ రంగాల్లో మరింత ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తుందని అన్నారు.

## యూరిక్ యాసిడ్ నివారిద్దాం

**ఇచ్ఛాపురం, జులై 3(వార్త):** ఈ రోజుల్లో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువైంది. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగితే.. కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. యూరిక్ యాసిడ్ సమస్యను తగ్గించడానికి ఆయుర్వేదంలో శాశ్వత పరిష్కారం లభిస్తుంది. శరీరంలో కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్‌లా.. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినా ఆరోగ్యానికి ప్రమాదకరం. కిడ్నీలు యూరిక్ యాసిడ్‌ను సమర్థవంతంగా తొలగించలేనప్పుడు మన శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు చాలావరకు పెరుగుతాయి. విసర్జన సరిగా జరగకపోయినప్పుడు యూరిక్ యాసిడ్ రక్తంలోనే నిలిచిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. దీనినే 'హైపర్ యూరిసిమియా' అంటారు.

### యూరిక్ యాసిడ్ పెరగడానికి ముఖ్య కారణాలు..

ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవడం, అధిక బరువు, డయాబెటిస్, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే కీళ్ల నొప్పి, నడకలో ఇబ్బంది, వాపు , కీళ్ల పగుళ్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. గౌట్, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, డయాబెటిస్, హైపోథైరాయిడిజం, కొన్ని రకాల క్యాన్సర్, సోరియాసిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది సాధారణంగా పురుషులలలో పురుషులలో 3.4-7.0 ఎన్త్ర వరకు యూరిక్ యాసిడ్, మహిళల్లో 2.4- 6.0 ఎన్త్ర వరకు యూరిక్ యాసిడ్ ఉంటే ఎటువంటి ప్రమాదం ఉండదు. ఆయుర్వేదంలో సుమారు 4 నుండి 6 నెలల కోర్సు చేయడం ద్వారా యూరిక్ యాసిడ్ తగ్గుతుంది, కీళ్ల నొప్పులు, కిడ్నీలో రాళ్లు, సోరియాసిస్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కేవలం ఆయుర్వేదంలో లభిస్తుంది.

# పలాసలో డైట్ అధ్యాపక బృందం తనిఖీలు



**పలాస, జులై 3 (వార్త):** శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు డైట్ అధ్యాపక బృందం శుక్రవారం పలాస మండలంలో వివిధ ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అకాడమిక్, పరిపాలనాపరమైనటువంటి మధ్యాహ్న భోజనం సంబంధించి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు అయినా చిన్నబాడం, ఉదయపురం పలాస కాశీబుగ్గ ,గరుడకండి ,పిఎన్.ఆర్ కాలనీ, జిల్లా పరిషత్ హై స్కూల్ అంబుసోలి, పెంటవీధి, చిన్న బాడం జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలను పనితీరు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు బోధనా విధానాలు విద్యా ప్రమాణాలు మధ్యాహ్న భోజన పథకం ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు ప్రభుత్వ మార్గదర్శికాల అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలు సందర్భంగా ప్రతి పాఠశాలలో తరగతి గదులను సందర్శించిన డైట్ బృందం విద్యార్థుల అభ్యసన స్థాయిని పరీక్షించింది. ఉపాధ్యాయుల బోధిస్తున్న తీరును బోదనలో ఉపయోగిస్తున్న టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ లను విద్యార్థులు నోటు పుస్తకాలను, రికార్డులు వార్షిక ప్రణాళికలు పాఠ్యాంశాల పురోగతి, విద్యార్థుల క్రమశిక్షణ వంటి అంశాలను పరిశీలించారు . పాఠశాలలు పరిశుభ్రత, తాగునీటి సదుపాయము, మరుగుదొడ్ల నిర్వహణ, పాఠశాల ఆవరణ పరిశోభ్రత, మొక్కల సంరక్షణ మౌలిక వసతులను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని డైట్ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు ఇదే తరహా కృషిని కొనసాగించాలని సూచించారు. ఈ తనిఖీలులో గుర్తించిన విషయాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, సత్యనారాయణలుతో చర్చించారు. ఈ తనిఖీల్లో డైట్ అధ్యాపక బృందం ఎ .వేణుగోపాల్, జి .ఇందువదన, ఎస్ మురళి, కె .రాజీవ్ కుమార్, ఎస్ రమణ పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546